ఆర్థికసాయం

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేజ్ 2లో నివసించే పి. శేఖర్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీవీజీ ట్రస్ట్ ద్వారా మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జి. రవి, భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మాధవరం సుదర్శన్‌రావుకు ఘన నివాళి



కూకట్‌పల్లి: తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ కీర్తిశేషులు మాధవరం సుదర్శన్‌రావు 5వ వర్ధంతి సందర్భంగా మూసాపేటలోని గూడ్స్‌షెడ్ రోడ్డులో ఆయన వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ.. సుదర్శన్‌రావు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన చేసిన త్యాగాలను ఈ తరం ఎప్పటికీ మరిచిపోదన్నారు. కార్యక్రమంలో అభిలాష్‌రావు, కపిల్‌రాజ్, రఘునందన్, అనిల్, లక్ష్మణ్, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

సేవామూర్తి రమాదేవి మృతి తీరని లోటు



సాక్షి, సిటీబ్యూరో: వృద్ధులు, మానసిక వికలాంగుల కోసం విశేష సేవలందించిన మానవీయ మహిళా సేవామూర్తి రమాదేవి మరణం తమకు తీరని లోటని అనురాగ్ హ్యూమన్ సర్వీసెస్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు 32 ఏళ్ల పాటు సామాజిక సేవారంగంలో అంకితభావంతో, సేవాతత్పరతతో ఆమె సేవలందించారని పేర్కొన్నారు. టోలిచౌకిలోని అనురాగ్ హ్యూమన్ సర్వీసెస్, సీనియర్ సిటిజన్ల గృహం, మానసిక వికలాంగుల శిక్షణ కేంద్రంలో రమాదేవి విశేష సేవలందించారని వారు గుర్తు చేసుకున్నారు. ఆమె జీవితకాలంలో సగం కన్నా ఎక్కువ జీవితం సేవలోనే గడిపారని కొనియాడారు. కాగా గురువారం అనురాగ్ హ్యూమన్ సర్వీసెస్ కార్యాలయంలో రమాదేవి సంస్మరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

7800 రేషన్ కార్డులు మంజూరు

దుకాణాల వద్ద లబ్ధిదారుల క్యూ



కొత్త రేషన్ కార్డు స్టేటస్ తెలుసుకోవటం కోసం సివిల్ సప్లై కార్యాలయానికి వచ్చిన ప్రజలు

బాలానగర్: పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేక సివిల్ సప్లై శాఖ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగిపోయేలా తిరిగిన ప్రజలు కాంగ్రెస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు అందటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మీ సేవాలో దరఖాస్తు చేసుకున్న వారు తమ కార్డు స్టేటస్ కోసం బాలానగర్‌లోని సివిల్ సప్లై కార్యాలయానికి వస్తుంటారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్, కూకట్‌పల్లి మండలలా పరిధిలో కొత్తగా 7,800 కార్డులు మంజూరు అయ్యాయి. దరఖాస్తుదారులు సివిల్ సప్లై కార్యాలయానికి వచ్చిన వారికి వారి స్టేటస్‌ను పరిశీలించి కార్డు మంజూరు అయినట్లుగా జిల్లా కార్యాలయం నుంచి సమాచారం ఉంటే వెంటనే కొత్త కార్డు నెంబర్ లబ్ధిదారులకు రాసి అందజేస్తున్నారు. వారు ఆ నెంబరుతో మీ సేవా కార్యాలయాలకు వెళ్లి ఒకసారి చెక్ చేసుకొని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే కార్డుల కోసం అప్లికేషన్స్ తీసుకోవటం అనేది నిరంతర ప్రక్రియ అని బాలానగర్ ఏఎస్ఓ కళ్యాణ్ తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



మోతీనగర్: పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎస్. ఎన్. బైరెడ్డి, రాఘవమ్మ ఇంటిగ్రేటి వాలంటరీ ఎవల్యూషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్ తులసినగర్‌లో చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెల్లవారుజాము నుంచి విధులు ప్రారంభించి, సాయంత్రం వరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తా చెదారాన్ని తరలించడంతో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అమోఘమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రెండు సేవా సంస్థల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టీ గుంటుపల్లి ఉమా మహేశ్వర్ చౌదరి, నాయకులు కొండపల్లి శ్రీలత, టింగిల్కర్ నాగేశ్వరరావు, నాగరాజు, కమ్మెల నాని, మాధవ కృష్ణ, గూడెపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పీజేఆర్ నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి



డ్రైనేజీ సమస్యను వివరిస్తున్న కుమార్ యాదవ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్, పీజేఆర్‌నగర్ కాలనీలోని 133 బ్లాక్ వద్ద డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇళ్ల మధ్య డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమై ఇళ్ల నుంచి వచ్చే డ్రైనేజీ ఇళ్ల మధ్యనే నిలిచిపోవడం వల్ల దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్పొరేటర్ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. సామాన్య ప్రజలు నివసించే కాలనీల సమ్యలు పట్టవా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు, రామరాజు, నర్సింగ్‌యాదవ్, సురేష్, జ్యోతి, రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

మూసాపేట: డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని కార్పొరేటర్ శిరీషబాబూరావు అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కైత్లాపూర్ విలేజ్, హనుమాన్ టెంపుల్ వద్ద, వివేక్‌నగర్‌లోని ప్రగతి కాలనీ వద్ద, శివాలయం రోడ్డులో, పీఎస్ఎం స్కూల్ రోడ్డులో మంగళవారం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమలలో ముత్యపాగ శ్రీనివాస్, అనిల్, సావిత్రి, లలిత, సంతోష్, యాదయ్యగౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

వీడీసీసీ రోడ్డు పనులు ప్రారంభం

బాలానగర్: బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ, జెండా వీధిలో నూతన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీడీసీసీ రోడ్డు పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా, బుర్జుకింది మల్లారెడ్డి, చంద్రపాల్, నర్రా దేవేందర్ రెడ్డి, రమేష్, రిషి యాదవ్, సుజాత గౌడ్, కవిత, మధులత తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మధుసూదన్ రెడ్డి తదితరులు

మూసాపేట: మూసాపేట గ్రీన్‌హిల్స్ రోడ్డులో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని రెయిన్‌బో విస్టాస్ మాజీ అధ్యక్షులు బండి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కృష్ణారావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. రెయిన్‌బో విస్టాస్ ఫేజ్ 1, రాక్ గార్డెన్, మెరీనా స్కై మూడు బహుళ అంతస్తుల భవనాలు ఉన్నాయని, వీటిలో సుమారు 15 వేల మంది నివసిస్తున్నారని తెలిపారు. నిత్యం 3 వేల మంది మహిళలు రాకపోకలు సాగిస్తుంటారని, రోడ్డు దాటే క్రమంలో రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, ఓంకార్ రెడ్డి, రామారావు, రామ్‌తిలక్, సుమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పరిసరాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు

ఆల్విన్‌కాలనీ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్లపై చెత్తను ఎక్కడపడితే అక్కడే వేయకూడదని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ మంగళవారం సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీలోని డ్రైనేజీ లైన్స్‌కు సంబంధించి అవసరమైన బడ్జెట్‌ను ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేరు వేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. కార్యక్రమంలో జి. రవి, సీహెచ్. భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, మహేష్, బషీర్, సుధాకర్, వెంకట్, చంద్రయ్య, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

మేధా స్కూల్‌ను సందర్శించిన చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు



ఓల్డ్ బోయిన్‌పల్లి : మత్తు పదార్థాల తయారీ కేసులో సీజ్ అయిన మేధా స్కూల్‌ను చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు సరిత, చందన సందర్శించి విద్యాశాఖ అధికారి హరిచంద్రతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలానగర్ మండలంలో ఎన్ని ప్రభుత్వ, ప్రయివేట్ స్కూల్స్ ఉన్నాయి, వాటికి ఏ క్లాస్ వరకు అనుమతులు ఉన్నాయి తదితర వివరాలను ఇవ్వాలన్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లిలోని ప్రయివేట్ స్కూళ్లపై విపరీతమైన ఫిర్యాదులు అందుతున్నాయని, వాటిపై కమిషన్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. మేధా స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులను వారు కోరుకున్న పాఠశాలలో చేర్పించాలని విద్యాధికారికి ఆదేశించారు. ఫీజుల విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని ఎంఈఓ తెలిపారు.

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

మేధా స్కూల్‌లో కొన్ని నెలలుగా మత్తు మందు తయారి చేసి వ్యాపారం కొనసాగిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి పి సత్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పాఠశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు ఎం శంకర్, మండల కమిటీ సభ్యులు వెంకట్, నర్సయ్య, శ్రీధర్, జగన్, వెంకట్, ధర్మారావు, రాము, ప్రభాకర్‌రెడ్డి, నర్సింగ్, నాగభూషణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, నజీముద్దీన్‌లకు ఒకేసారి పదోన్నతి లభించింది. మంగళవారం బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించి వీడ్కోలు పలికారు.



IN THE COURT OF THE HON'BLE Ist Jr. CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDERABAD
OS No. 205 of 2020

Between:
State Bank of India
RACPC-Secunderabad ...Plaintiff
And
Surapaneni Sushma and another ...Defendant
To
1) Surapaneni Sushma, W/o. S.Rama Krishna
2) Rama Krishna, S/o. P.S. Singavarapu
Both are R/o. Flat No. 1307, B.No.-1, Panchavati Aparts, Pragathinagar, Kukatpally, Hyderabad-500072.

NOTICE

The abovenamed plaintiff filed suit for Money Recovery against both of you for Rs 3,26,793/- (Rupees Three Lakh Twenty Six Thousand Seven Hundred Ninety Three only) before the Hon'ble Ist Junior Civil Judge, City Civil Courts, Secunderabad. The Hon'ble Court has directed notice against both of you through paper publication and the matter is posted to 18-09-2025 for your appearance. You both have to appear before Hon'ble Ist Junior Civil Judge, City Civil Courts, Secunderabad at 10-30 AM or If you fail to appear before Hon'ble Court, the matter will be heard and both you are set ex-parte.

By order of the
Hon'ble Ist Junior Civil Judge, City Civil Courts, Secunderabad.

Sd/- M.P. SANJAY, Advocate for the Plaintiff
H.No. 31, Tarbund Bazar, Tarbund, Secunderabad-500 009 Ph : 040-27758473, Cell : 8885625424

